
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 15 నవంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మద్యం షాపు ఎత్తివేయాలని వినతి

ప్రజాశక్తి -కందుకూరు: సుందరయ్య నగర్లో ఏర్పాటు చేసిన మద్యం షాపుని తొలగించాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోబికాకి సోమవారం అర్జీ ఇవ్వడం జరిగింది. సుందరయ్య నగర్ కాలనీ వాసులు మహిళా సంఘం నాయకులు, కందుకూరు పట్టణం ఆరో వార్డు సుందరయ్య నగర్లో నివాస ప్రాంతాల్లో మద్యం షాపుని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎలిమెంటరీ స్కూలు, చర్చి ,మసీదులు న్నాయని తెలిపారు. తక్షణమే మద్యం షాపుకి తొలగించాలని సుం దరయ్య నగర్ నివాసులు, మహిళా సంఘం నాయకులు సబ్ కలెక్టర్కి వినతిపత్రం అంద జేశారు. సబ్ కలెక్టర్ వెంటనే స్పం దించి మద్యం షాపుని తొలగించాలని కమి షనర్కి రాస్తున్నానని తెలియజేశారు. కార్యక్ర మంలో మహిళా సంఘం నాయకులు ఎస్కె మల్లికా, ఎస్కె మహబూబ్ జాన్, వై.రమాదేవి, మహ బూబ్ షఫీ, ముం తాజ్, ఎండి ఎస్కె అమీర్ ,ఎస్ కే సుభాని, ఎస్కె షబ్బీర్ ,ముంతాజ్ బేగం పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలి:మంత్రి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలో భారీ వర్షాలు స్థితిగతులపై మంత్రి కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజల రాకపోకలకు ఏలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని అయ్యప్ప గుడి, మాగుంట లేఅవుట్, రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జిలలో నీరు నిలిచి రాకపోకలకు చాలా అంతరాయం కలిగిందని ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించి భవిష్యత్తులో ఇటువంటివి జరక్కుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కావలి ప్రాంతంలో భారీగా వర్షం కురిసి ఇళ్ళ లోకి నీరు వచ్చాయని అక్కడ నీటిని తొలగిం చేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. వర్షం తగ్గాక వ్యవసాయ ఉద్యాన శాఖల ద్వారా పంట నష్టం అంచనాలను తయారు చేసేందుకు సిద్ధం కావాలని , అవసరమైతే సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. వరద నీరు పంట పొలాల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్ డి ఆర్ పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఇళ్లకు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు.అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ప్రతి ప్రభుత్వ శాఖ వారి పరిధిలో తాజాగా నష్టం అంచనాలను సిద్ధం చేసి కలెక్టర్ ద్వారా నివేదిక పంపాల్సి ఉంటుందన్నారు.ఇటీవల ఓవల్ పాఠశాలలో చిన్నారి బాలికపై జరిగిన అత్యాచార సంఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని జిల్లాల్లో మరెక్కడ పునరావతం కారాదని హెచ్చరించారు. జరిగిన సంఘటనపై లోతుగా విచారించి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని విద్య, పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. సంఘటన జరిగిన పాఠశాలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరల పాఠశాల నిర్వహణకు వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని సూచించారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

జిల్లాకు మరో భారీ వర్ష సూచన

జిల్లాకు మరోసారి భారీ వర్ష సూచన ఉన్నందున జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం అందరూ అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా నివారించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని మంత్రికి వివరించారు.జిల్లాలో గత మూడు రోజులుగా సాధారణం కంటే కొంత అధికంగా వర్షపాతం నమోదు అవుతుందన్నారు. గత 24 గంటల్లో 10 మండలాల్లో పది సెంటీమీటర్ల కంటే అధికంగా వర్షపాతం నమోదయిందన్నారు. అలాగే గత నాలుగు రోజులుగా 28 మండలాల్లో పది సెంటీ మీటర్ల కంటే అధికంగా వర్షపాతం నమోద యిందన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు 70 శాతం నిండాయన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అప్రమత్తం చేశామన్నారు. కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నెంబర్తో ఒక కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేసి తుపాను సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎక్కడైనా రహదారులు గానీ, చెరువులు గానీ దెబ్బతింటే వాటిని 24 గంటల్లో మరమ్మత్తు చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మండల ప్రత్యేక అధికారులు తహశీల్దార్లు ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. .ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగకుండా చూస్తున్నామని, మంచి నీటి సరఫరా నిరంతరాయంగా అందిస్తున్నామని, అవసరమైన చోట్ల ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైనన్ని మందులు అందుబాటులో ఉంచామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సహాయక చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. సోమవారం సాయంత్రం వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాలో ఈనెల 19 నుండి 24వ తేదీ వరకు కూడా మరలా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సంయుక్త కలెక్టర్ శ్రీ రోణంకి కూర్మానాథ్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అవసరమైన చోట్ల నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ హిమవతి, ఇన్ఛార్జి డిఆర్ఓ మలోల, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ రాజ్, జల వనరుల శాఖ ఎస్ ఈ లు రంగనాథ ప్రసాదరావు,సుబ్రహ్మణ్యం, కృష్ణమోహన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, డీఈవో వి ఎస్ సుబ్బారావు, డిపి ఓ ధనలక్ష్మి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ ఏడి సుబ్బారెడ్డి, సిపిఓ సాలెం రాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఓవెల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

విద్యార్థి సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక డైకాస్ రోడ్ లోని ఓవెల్ స్కూల్ గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థుల ఐక్యతా చరణంతో స్కూల్ ముందు బైఠాయించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికి మూడు రోజులు గడుస్తున్న ప్రిన్సిపాల్ పైన కానీ డైరెక్టర్ పైన కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కనీసం విద్యార్థిని దగ్గరకు వచ్చి ఏం జరిగిందని కూడా పలకరించేటువంటి పరిస్థితుల్లో కూడా యాజమాన్యం లేదని తెలియజేశారు. ఘటనకు కారకులైన యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లి తండ్రులు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ, బిసిఎస్ఎఫ్ నాయకులూ పాల్గొన్నారు.

నీటమునిగిన ఇళ్లు..ఆందోళనలో ప్రజలు

-సిపిఎం నగర కమిటీ బృందం పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు

రెండు రోజులుగా నగరంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో ఇళ్లు నీట మునిగాయి. నగరంలోని పలు అండర్ బ్రిడ్జిలు నీటితో నిండిపోయి రాకపోకలు స్తంభించిపోయాయి. వేదాయపాళెం, బొల్లినేని సెంటర్, కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్, మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జి , రామలింగాపురం అండర్ బ్రిడ్జి, విజయమహల్ గేట్ అండర్ బ్రిడ్జి, ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జిలో ఏకంగా ఓ ప్రయివేట్ బస్సు నీటిలో చిక్కుకుపోయింది. ఇదిలా ఉంటే 53వ డివిజన్ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీ బుడబుక్కల వారి నివాసిత ప్రాంతం, వెంకటేశ్వరపురం పెట్రోల్ బంక్ డౌన్ ప్రాంతం వర్షపు నీటమునిగింది. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం నగర కమిటీ బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయని, ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారని అన్నారు. చిన్న చిన్న చర్యలు, అవుట్ లెట్లు ఏర్పాటు చేసి ఉంటే ఈ ప్రాంతంలో ఇల్లు ముంపునకు గురి అయి ఉండేవి కాదన్నారు. నిరుపేదలు గిరిజనులుగా ఉన్నటువంటి ప్రజలు ఇల్లు మునిగిపోయే నిర్వాశ్రయులుగా మిగిలారన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి అవుట్ లెట్లు ఏర్పాటు చేసి వర్షపు నీరును పెన్నా నదిలోకి వదిలే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాలలో ఉన్న పరిస్థితిని ఫోన్ ద్వారా కమిషనర్ హరితకు వివరించారు. తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకుంటామని కమిషనర్ హరిత తెలిపారు. పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ముంపు బాధితులకు భోజనాలు వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులను గాంధీ గిరిజన కాలనీ ఎలిమెంటరీ స్కూలుకు సిపిఎం నాయకులు తరలించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ములుం ప్రసాద్, శాఖ కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ,స్థానిక సిపిఎం నాయకులు కంపా ఈశ్వరయ్య, కందికట్టు సుబ్రహ్మణ్యం,రవి సునీల్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

అసత్య ప్రచారాలు మనుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: వైసిపి ప్రభుత్వం రైతు కోసం ఎంతో చేస్తున్నప్పటికీ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయ డానికి టిడిపి - ఎల్లో మీడియా పనిగట్టుకుని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి మండిపడ్డారు. సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, ఎల్లో మీడియాకు పవన్ కల్యాణ్ వంతపాడుతూ, వారికి తానాతందానా అంటున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు-పవన్ కల్యాణ్ లు రాష్ట్రానికి రాహు-కేతువుల్లా తయారై, రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్నారన్నారు. ఉచిత పంటల బీమా అమలులో రాష్ట్రం, దేశానికే ఆదర్శంగా నిలిచిం దన్నారు. ఆ విషయాన్ని ఏనాడూ రాయని ఓ పత్రిక యాజ మాన్యం 'బీమా ఆశలపై నీళ్ళు..'అం టూ కొంతమందికి బీమా సొమ్ము అందలేదంటూ రాతలు రాయడాన్ని తప్పుబట్టారు. అనర్హులైన రైతుల కు బీమా సొ మ్ములు ఎలా ఇస్తారని రాతలు రాసి ం దన్నారు. అర్హులైన రైతులను గుర్తిస్తుంటే.అనర్హులకు అందలేదన్నారు.

జగనన్న ఇళ్లపై అనవసర రాజకీయం

ప్రజాశక్తి-కందుకూరు:జగనన్న పేదల సంక్షేమం కోసం,నిర్మిస్తున్నటువంటి గహాలపై లేనిపోని అపోహలు కల్పిస్తూ, జనసేన ,తెలుగుదేశం పార్టీలు వ్యవహరి స్తున్నటువంటి తీరు గర్హనీయమని పట్టణ వైసిపి అధ్యక్షుడు షేక్ రఫీ మండిపడ్డారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో రఫీతో పాటు, న్యాయవాది ఎం. కిషోర్ మాట్లాడుతూ జనసేన, టిడిపి నాయకులు పేదల గహాలపై వక్రభాష్యాలు చేయడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణం ఒక మహా యజ్ఞమని, ప్రతి అర్హుడికి నివాసయోగ్యమైన గహాన్ని అందించేటువంటి సదుద్దేశంతో సిఎం. జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. ప్రజాసంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వంపై అనవసరంగా బురద చల్లడం హేయమని వారి రువురు ఆక్షేపించారు. వీకెండ్ రాజకీయ నాయకులు హల్చల్ చేస్తూ ,సోషల్ ఆడిట్ పేరుతో అబూత కల్పనలతో, ప్రజలను మభ్యపెట్టేటువంటి మాటలు మాట్లాడడం సహేతుకం కాదని వారు ఈ సందర్భంగా ఖండించారు. ఈ విషయంపై జనసేన నాయకులకు ప్రజల తిరుగుబాటు, ప్రతిఘటన తప్పదని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి అధ్యక్షుడు రఫీ

చెత్త వేయొద్దు

ప్రజాశక్తి-కందుకూరు: మున్సిపాలిటీ 29వ వార్డు దూబగుంటలో ఎస్సి కులానికి చెందిన మెడబలిమి మాలకొండయ్య పొలంలో కందుకూరు మున్సిపాలిటీ వారు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి, సోమవారం చెత్త ను ట్రాక్టర్ ద్వారా తీసుకొచ్చారు. దూబగుంట దళిత కాలానికి చెందిన బండి భగత్ సింగ్ ఆధ్వర్యంలో యువకులు అడ్డుకున్నారు. అనంతరం కమిషనర్కు వినతిపత్రం అందజేశారు.

మొక్కుబడిగా గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశకి-గుడ్లూరు :స్థానిక మెయిన్ బజార్లోని ఎర్రన గ్రంథాలయం కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మొక్కుబడిగా వారోత్సవాలు నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పిల్లలకి నిర్వహించాల్సిన క్విజ్ పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించలేదు. దీంతో ఒకరిద్దరు నాయకులు పిలిపించి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహించారు. సర్పంచి పాలకుర్తి శంకర్ ,ఎంపీపీ పులి రమేష్ పాల్గొన్నారు.

బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు: నియోజక వర్గంలోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఎస్ఎంకె. మాల్యాద్రి రెడ్డి విచ్చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆపద సమయంలో దిశా యాప్ ను ఏవిధంగా వినియోగించాలి వాటి ఉపయోగాలను తెలియజేశారు. మహిళా పోలీస్ పద్మ, స్రవంతి, సునీత అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అకడమిక్ డీన్ షేక్ జహంగీర్ బాషా, 10వ తరగతి ఇన్ఛార్జి ఎం. రమేష్ బాబు, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్ ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని, దిశా అవగాహన లో భాగం గా సేవ్ గర్ల్ సేవ్ సొసైటీ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి సహకరించిన పట్టణ ఎస్ఐ కిషోర్ బాబు, సిఐ వెంకటేశ్వర్లు, మిగతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ప్రజాశక్తి–ఉలవపాడు: సోమవారం జి.వి.ఎస్. ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఎన్.ఎస్.ఎస్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర బాబు నెహ్రూ జీవిత విశేషాలను వివరించారు. డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో నెహ్రూ పాత్ర గురించి వివరించారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఉలవపాడు:నూతన బోధన విధాననికి అనుగునంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నూతన ఒరవడి కింద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్న మోహన్‌రెడ్డి డిజిటల్ గ్రంథాలయాలను ప్రవేశపెట్టడం జరిగిందని కందుకూరు ఎంయల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామంలో నూతనంగా సచివాలయ భవనన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉలవపాడు పరిధిలో 5 డిజిటల్ గ్రంధాలయాలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పిఆర్‌డిఇ వెంకటేశ్వర్లు, ఎఇ కోటేశ్వరావు, సర్పంచ్ కె.సుధరాణి, ఎంపిపి మస్తానమ్మ, జెడ్‌పిటిసి ఆరుణమ్మ, వైద్యులు సతీష్ బబు, మన్యం మహలక్ష్మి, త్యాగరాజు, ఎన్ పోతురాజు, రామల సింగారెడ్డి, ఎస్‌డి ఫజుల్ పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మహిధర్‌రెడ్డి

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు:సహకార సొసైటీ బ్యాంకులు అందించే రుణాలను పొంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సొసైటీ సంఘం అధ్యక్షులు ఎన్ రామకష్ణ అన్నారు. గుడ్లూరు సహకార పరపతి సంఘం కార్యాలయంలో సహకార సొసైటీ వారోత్సవాల సందర్భంగా జెండా సోమవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో సహకార సొసైటీ సెక్రటరీ గొర్ల కోటేశ్వరరావు, సిబ్బంది కొండయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

టిడిపి ఆధికారంలోకి రావాలి

ప్రజాశక్తి -కందుకూరు:ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణుల కష్టాలు తొలగి పోవాలంటే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. కందుకూరు నియోజకవర్గం ఆర్టిఎస్ శిక్షణ కార్యక్రమం సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని నిర్దేశించి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడారు. సమావేశంలో తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, టిడిపి నాయకులు వేముల గోపాలరావు, మాదాల లక్ష్మి నరసింహం, దామా మలేశ్వరరావు, నార్నె రోశయ్య, దివి సౌభాగ్య, కందుకూరు నియోజకవర్గ నాయకులతో పాటు మహిళా నాయకులు అందరూ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి

మాటామంతి కార్యక్రమం

ప్రజాశక్తి-కందుకూరు:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుమహిళా రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సూచన మేరకు కందుకూరు నియోజ కవర్గం తెలుగుమహిళా అధ్యక్ష ురాలు దివి సౌభాగ్య ఆధ్వర్యంలో కందు కూరు పట్టణం 10వ వార్డులో దివివారిపాలెం , గనిగుంటలో "మాటా – మంతి" కార్యక్రమాన్ని కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , నెల్లూరు పార్ల మెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ , అధికార ప్రతినిధి దుర్గంపాటి పద్మజ , కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి అల్లం సుమతి, కందుకూరు పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముచ్చు రాజ్యలక్ష్మి, కల్లూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

డయల్ యువర్ కమిషనర్‌కు16 అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక పురపాలకసంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 9 అర్జీలు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా 7 అర్జీ మొత్తం 16 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందరూ సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉలవపాడు:ప్రతిరోజూ ఉలవపాడు ఆసుపత్రికి సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు, కావలి మండలాల నుంచి ప్రజలు వస్తు ఉంటారు. ముఖ్యంగా గర్భిణులు స్కానింగ్ కోసం ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగానే.. వారు వెంటనే స్పందించి, ఉలవపాడు ఆసుపత్రికి స్కానింగ్ మిషన్ వచ్చేలా గట్టిగా ప్రయత్నం చేసి సఫలం అయ్యారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉలవపాడు:స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజున బాలల దినోత్సవం సందర్భంగా మన దేశ మొదటి ప్రధాని భారత రత్న కీర్తిశేషులు జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో డి.కోటేశ్వరరావు కోరారు.

జిల్లాలో డిప్యూటీ స్పీకర్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్ర స్వామి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడంలో భాగంగా సోమవారం స్థానిక ఆర్అండ్‌బి అతిధి గృహానికి చేరుకున్నారు. డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్ర స్వామిని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివద్ధి కార్యక్రమాలను డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామికి కమిషనర్ వివరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువులోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతాధికారి తమకు సంభందించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. స్పందన వేదికలో 15 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. స్పందన వేదికలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో సోమవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిల్డ్రన్స్ డే వేడుకల్లో భాగంగా అపోలో ప్రాంగణం పిల్లల కేరింతలు, ఆటపాటలతో సంతోషకరమైన వాతావరణం నెలకొంది. చిన్న పిల్లల వైద్యనిపుణులు, సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది చిన్నారులతో ఆటపాటలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముందుగా అపోలో ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డాక్టర్లు రూప, రఫీ పిల్లల ఆరోగ్యం గురించి పలు సూచనలను తల్లిదండ్రులకు అందించారు. అనంతరం నెల్లూరు అపోలో స్పెషాలిటీ సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. వారికి చిన్నతనం నుంచే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పై ఉందని వారికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిం చాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉందన్నారు. ప్రతి తల్లి తండ్రి పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక దష్టి సాధించాలన్నారు.ఈ వేడుకలలో అపోలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'వరల్డ్ డయాబెటిస్ డే'




మాట్లాడుతున్న డాక్టర్ సునంద

ప్రజాశక్తి-నెల్లూరు:నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని డాక్టర్ బిసిరాయ్ లెక్చర్ గ్యాలరీలో సోమవారం వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా మధు మేహ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రముఖ మహిళా ఎండోక్రైనా లజిస్ట్ డాక్టర్ టి. సునంద మాట్లాడుతూ మధుమేహ వ్యాధి గతంలో 50 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే ఎక్కువగా వచ్చేదని అది కూడా పురు షులపైనే దీని ప్రభావం ఎక్కువగా ఉండేదన్నారు. నేడు మధుమేహ వ్యాధిగ్రస్తులలో పురుషులతో పాటు స్త్రీలు అధికంగా బాధపడుతు న్నారని తెలిపారు. ఇంటి పనులు, ఉద్యోగం, ఒత్తిడి తదితర అంశాలు దీనికి కారణమ – వుతున్నాయని తెలిపారు. ఇటువంటి తరుణంలో ఈ వ్యాధిపై స్త్రీలు అవగాహన పెంచు కోవడం చాలా అవసరమన్నారు.ప్రస్తుత జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు, మరీ ముఖ్యంగా కోవిడ్ వ్యాధి వలన ఇబ్బడిముబ్బడిగా స్టెరాయిడ్స్ వాడటం కారణంగా చిన్న పిల్లలు సైతం మధుమేహ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధి ఒకసారి నిర్ధారణ అయిన తర్వాత సొంత వైద్యం, ఆహార నియమాలు, చిన్నచిన్న ల్యాబ్‌లలో పరీక్షలు చేయించుకోవడం తగదన్నారు. వ్యాధి బారినపడినవారు ఎండోక్రైనాల జిస్టును సంప్రదించి తగు సూచనలు, సలహాలు పాటించడం ద్వారా వ్యాధిని అదుపులో ఉంచడమే కాకుండా ప్రాణాం తకమైన ఇతర వ్యాధులు సంక్రమించకుండా అరికట్ట వచ్చునని తెలిపారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా సంబంధిత రక్తపరీక్షలు గుర్తింపు పొందిన ల్యాబ్‌లో చేయించుకుని స్పెషలిస్టు డాక్టర్ల సలహాలతో డైటీషియన్ల పర్యవేక్షణలో ఆహార నియమాలు పాటిస్తూ, ప్రతిరోజూ విధిగా కనీసం 30 నిమిషాల పాటు నడక, ఇతర వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలన్నారు.కార్యక్రమంలో నారాయణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్ రెడ్డి, ఎ.జి.ఎం సి.హెచ్ భాస్కర్ రెడ్డి, వైద్యులు, నర్సి ంగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్‌పి సిఇఒ

ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుధీర్ డయాబిటీస్ సెంటర్, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో కస్తూరిబా కళాక్షేత్రంలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్‌పి సిఈఓ చిరంజీవి హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 నిర్వహించబడుతుందని, మధుమేహం నియంత్రణ కోసం కత్రిమ ఇన్సులిన్ కనుగొన్న శాస్త్రవేత్త ఫెడరిక్ బాంటింగ్ జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ నివారణ దినోత్సవం నిర్వహించు కుంటున్నామన్నారు.కార్యక్రమంలో ఎన్.వై.కె కోఆర్డినేటర్ ఏ.మహేందర్ రెడ్డి, సెట్నెల్ సీఈఓ డి.పుల్లయ్య, ఎన్జీవో కోఆర్డినేటర్ సహదేవయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్‌పి సిఈఓ చిరంజీవి

ముంపు ప్రాంతాల్లో తక్షణ చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర వ్యాప్తంగా కురుస్తోన్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలియజేశారు. సోమవారం స్థానిక వైఎస్సార్ కాలనీ, శ్రామిక నగర్, రెవెన్యూ కాలనీల్లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి కమిషనర్ పర్యటించారు. అదే విధంగా స్థానిక మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్, లెక్చరర్స్ కాలనీ, అనిల్ గార్డెన్ సమీపంలోని పంట కాలువ ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, ప్రధాన కాలువలకు వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపై నిలవ ఉండకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి రవాణా మార్గాలలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న కల్వర్టులు, కాలువలకు త్వరితగతిన మరమ్మతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలవకుండా అన్ని లోతట్టు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలని, అవసరమున్న ప్రాంతాల్లో మోటార్ల ద్వారా నీటిని తోడివేయాలని సూచించారు. వరద ప్రభావానికి గురైన ప్రాంతాలను గుర్తించి వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావ సమస్యలను స్థానిక సచివాలయం లేదా కార్పొరేషన్ కు సమాచారం అందించి తగిన సహాయం పొందాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం ఎస్.ఇ సంపత్ కుమార్, ఈ.ఈ శేషగిరి రావు, డి.ఇ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మునక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

సర్వేపై వలంటీర్లకు అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మండలాన్ని ఒక యూనిట్‌గా మార్చి జరిపే సర్వేలో భాగంగా బిట్ -1 సచివాలయాన్ని ఆయన సందర్శించి సోమవారం వాలంటీర్లకు ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో ఆధార్ సేవలు ఎపి సేవా సర్వీస్ సేవలు పెంచాలని సిఆర్ యాప్ అందరూ అప్‌డేట్ చేసుకొని సర్వేలో అప్రమత్తంగా చేయాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు కురుస్తున్నందున ఏదైనా నష్టం వాటిలితే వెంటనే తహశీల్దార్ కార్యాలయానికి లేక ఎంపిడిఒ కార్యాలయానికి సమాచారాన్ని అందివ్వాలని కోరారు. గ్రామాల పరిస్థితిపై కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇఒ ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం లో సోమవారం మండల ప్రత్యేక అధికారి మృదుల పలు శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు. నవంబర్ చివరి వరకు తుఫానులు ఉన్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలో ఎఫెక్ట్ ఉన్న మండలాల్లో అల్లూరు కూడా ఉందని వ్యాఖ్యానించారు. పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే సమాచారం తెలియజేయాలన్నారు. ప్రధానంగా ఇంటి ముందు మురుగు లేకుండా చూడాలని అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న డ్రెయినేజీ సమస్యలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంపిడిఒ శ్రీదేవి, డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఇస్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నవీన్ కుమార్, ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఎంఇఒ నాగేశ్వరరావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి మృదుల

ముగిసిన కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మహిమ లూరు గ్రామంలో 5వ తేదీ నుండి జరుగుతున్న కంటి వైద్య శిబిరం ముగింపు సందర్భంగా కుడుముల సుధాకర్‌రెడ్డి అధ్యక్షత అభినందన సభను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యానాది రెడ్డి, ఎస్ఐ శివశంకర్ రావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన గుండ్రా సతీష్ రెడ్డిని అందరూ కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి డోనర్స్‌గా వ్యవహరించిన రామకృష్ణన్, భాను లను సత్కరించారు. కార్యక్రమంలో మొత్తం పది రోజుల పాటు జరిగిన కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న శంకర నేత్రాలయ డాక్టర్లకు వారి సిబ్బందికి, ఈ శిబిరంలో పది రోజులు పాటు సేవలందించి ఇన్‌ఛార్జిలందరినీ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరిని కూడా సన్మానించారు. కార్యక్రమాన్ని ఆ గ్రామ పెద్దలు వల్లూరు రమణారెడ్డి, మహిమలూరు శ్రీనివాసులు, నిజమాల నరసింహులు నిర్వహించారు. రామస్వామిపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుడుముల సుధాకర్‌రెడ్డి

విజృంభిస్తున్న విష జ్వరాలు

- కలుషిత నీటితో సమస్య - అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలో విష జ్వరాలు విజృంభిస్తూ ఉండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాతావరణంలో మార్పులు సంభవించి విపరీతంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో అధికంగా సీజనల్ వ్యాధులు సోకుతున్నాయి. ప్రధానంగా డెంగీ, టైఫాయిడ్, అతిసార బారిన పడుతున్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న వాటర్ ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో కలుషిత నీటి కారణంగా అనేక వ్యాధులు సంభవిస్తున్నాయి. అలాగే డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన కారణంగా దోమలు గుడ్లు పెట్టి అందులో లార్వా ఏర్పడి వాటి సంతతిని అధిక సంఖ్యలో ఉత్పత్తి చేస్తున్న క్రమంలో దోమకాటుకు చంటి బిడ్డల నుండి పండు ముసలి వరకు విష జ్వరాలతో కాలం గడుపుతున్నారు. విష జ్వరాలు సోకిన ఎంతోమంది ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. ఒక్కొక్క కుటుంబంలో అందరికీ జ్వరాలు సోకడంతో వారంతా హడలుతున్నారు . అక్కడక్కడ పైప్‌లైన్‌లో దెబ్బతిని వర్షపు నీరు అందులోకి చేరుకోవడంతో తాగునీరంతా కలుషితం అవుతుందని వాపోతున్నారు. అధికారులు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రచార ఆర్భాటాలు తప్పితే ఇసుమంతైన పని కనిపించడం లేదని బాధిత ప్రజలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. కనీసం దోమలకు మందును పిచికారి అలాగే మురుగు ప్రదేశాలలో బ్లీచింగ్ చల్లించే స్థితి కూడా కాన రావటంలేదని ఆగ్రహావేశాలు వ్యక్తపరుస్తున్నారు. మండలంలో 10 పంచాయతీలు, నగర పంచాయతీ పరిధిలో కూడా పారిశుధ్య నిర్వహణకు ఎక్కడ కూడా చర్యలు చేపట్టిన దాఖలు లేవని అంటున్నారు. ఆయా శాఖల అధికారులు పంచాయతీల్లో నిధులు లేవని సరి పెట్టుకోవడంతో ప్రజలు విమర్శనాస్త్రాలు గుపిస్తున్నారు. ఇకనైనా అధికారులు సత్వరమే స్పందించి గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్య నిర్వహణకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న మురుగునీరు

సొంతింటి కల సాకారమే జగనన్న లక్ష్యం

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల సాకారం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మేకపాటి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.56వేల కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. 25 లక్షల మందికి వైఎస్ఆర్ జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు అందజేయడంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతిపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తూ అసలైన పేదలకు ఇళ్లు దక్కుతుండడంతో అడ్డుకోవడం సరికాదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 147 లేఅవుట్లలో 10వేల మంది లబ్ధిదారులకు జగనన్న వైఎస్ఆర్ కాలనీలో ఇళ్ల పట్టాలు అందజేశారని ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. ఇదే క్రమంలో గత ప్రభుత్వం టిడ్కో భవనాలను అసంపూర్తిగా నిర్మించి ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా వదిలేసిందన్నారు. దీంతో ఇటీవల ఆ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. 300 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లు కేవలం ఒక్క రూపాయి నామమాత్రపు ధరకే లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు ఇప్పటికే ఆత్మకూరు టిడ్కో భవనాల్లో ఎందరో లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో చేరినట్లు ఆయన వివరించారు. మరికొన్ని కేటగిరి ఇళ్లకు గత ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే 50 శాతం తగ్గించి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలు ఇలా ఉండగా, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాలు చేయడం తగదని, పేదలకు ఇళ్లు అందజేయడంలో సహకరించాలే తప్ప వారికి రాకుండా విద్వేషాలు రెచ్చగొట్టడం మంచిది పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, బోయల పద్మజారెడ్డి, ఎఎస్‌పేట వైసిపి కన్వీనర్ పందిల్లపల్లి సుబ్బారెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

పెళ్లేరు దళితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పెళ్లేరు దళితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు పేర్కొన్నారు. సోమవారం పెళ్లేరు దళితులకు సంఘీభావంగా మున్సిపల్ బస్టాండ్ నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు మాట్లాడుతూ చేజర్ల మండలంలోని పెళ్లేరు గ్రామ భూస్వాములు దౌర్జన్యం చేసి దళితుల భూములను లాక్కున్నారన్నారు. ఈ సమస్యపై నిరసన చేపడుతున్న వారికి న్యాయం చేసే వరకు పోరాడతామని పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నంద ఓబులేసు మాట్లాడుతూ పెళ్లేరు దళితుల భూ సమస్యలపై ఈరోజుటికి 21 రోజుల నుండి దీక్షలు చేస్తూ ఉంటే ఇప్పటివరకు అధికారులలో చలనం లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం తరపున రైతు సంఘం నాయకులు ఇక్కడికి వచ్చి సంఘీభావం తెలపడం సంతోషకరమైన విషయం తెలియజేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి పేదలైన దళితులకు భూముల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణమోహన్, రమణయ్య, ఐద్వా నాయకురాలు గుల్జార్‌బేగం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బాలాజీ తదితరులున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బిఎస్‌పి, సిపిఎం నాయకులు

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నోడల్ అధికారి సుధీర్‌బాబు తనిఖీ చేశారు. పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సందర్శించారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించినట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ఎ.పి.ఒ.ప్రసాద్, ఎంఇఒ జయంత్ బాబు, హెచ్ఎం గంగాధర్ పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్..

ప్రజాశక్తి-ఉదయగిరి

175 సీట్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారం చేపట్టబోతున్నారని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి జోస్యం చెప్పారు. సోమవారం వైసిపి క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు భజన చేసేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వైసిపి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు ఆశాపదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు మూడు సంవత్సరాల చూసే ప్రశ్నించలేక యువ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక సీట్లతో గెలిపించారని మూడు సంవత్సరాల చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకోవడం మీ చేతగాని తనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్ర మహిళలకు ఆత్మధైర్యాన్ని భరోసా కల్పించేందుకు ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇస్తుంటే అలాంటి వారిపై అభాండాలు వేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. 600 అబద్ధాలు ఆడి అధికారం చేపట్టి అభివృద్ధి శూన్యం చేసిన అలాంటి వారికి వత్తాసు పలుకుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజలు చూస్తూ ఊరుకోరని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్, నాయకులు కృష్ణారెడ్డి, రోజా స్టూడియో పెంచలయ్య, సుందర బాబు, జబ్బార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి

సింహాద్రి రావుకి సేవా పురస్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రపంచ బాలల దినోత్సవం, నెహ్రూ యువకేంద్రం ఫౌండేషన్ డే సందర్భంగా నెల్లూరు కస్తూర్బా కళా క్షేత్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకి ఉత్తమ సేవాపురస్కారం జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ మహేంద్రరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రం ద్వారా బాల, బాలికలకు, నిరాశ్రయులకు అందిస్తున్న సేవలు గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ చిరంజీవి, జిల్లా సెట్నల్ అధికారి జయప్రకాశ్, తదితరులున్నారు.



చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం రోజుల క్రితం నియోజకవర్గం మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరుపై క్రీడా పోటీలు నిర్వహించారు. బాలికలకు మూడు విభాగాలు బాలురకు నాలుగు విభాగాలు చేశారు. ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి ఆలోచన మేరకు ప్రతి ఏటా నవంబర్‌లో ఒక పండుగలాగా అన్ని పాఠశాలలకు జూనియర్ సీనియర్ విభాగాలలో దాదాపు 6 ఆరోగ్యానికి సెలెక్ట్ చేసి మినిమం ప్రైజ్‌మనీ రూ.10 వేలు ఉండేటట్లు మొత్తం ఐదు లక్షలు ప్రైజ్‌మనీని డిక్లేర్ చేశారన్నారు. పిల్లలకి చదువుతోపాటు ఆడుకోవడం చాలా అవసరమని తెలిపారు. ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అభిరామ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఈ పాఠశాలకు 25 స్పోర్ట్స్ యూనిఫామ్ అతి త్వరలో అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, చౌదరి, ఇందిరమ్మ, దమ్ము పద్మమ్మ, ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న డాక్టర్ శ్రావణ్‌కుమార్

టెన్నిస్‌లో శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థి ఫస్ట్

ప్రజాశక్తి-కావలి

విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో 11, 12 తేదీలలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్ డిగ్రీ కళాశాలల టెన్నిస్ సింగిల్స్ పోటీలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి దారా.వినోద్ కుమార్ ప్రథమ స్థానంలో విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా సోమవారం కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో కళాశాల యాజమాన్యం ఈ విద్యార్థి వినోద్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకి రామ్, ప్రిన్సిపాల్ పి.వీరావులు మాట్లాడారు. తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అందువల్లే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ బహుమతులను తమ విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారని తెలిపారు. 19, 20 తేదీలలో తమిళనాడులోని వెల్‌టెక్ యూనివర్సిటీలో జరిగే అంతర్ యూనివర్సిటీ స్థాయి టెన్నిస్ పోటీల్లో వినోద్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రవికాంత్, బోధనా సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాల్, తదితరులున్నారు.



విజేతను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం



టిడ్కో గృహాల వద్దనిరసన తెలుపుతున్న నాయకులు

మోసపూరితంగా జగనన్న కాలనీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జగనన్న మోసం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ సమీపంలోని జగనన్న కాలనీలను, జాలయ్య నగరం సమీపంలోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. జగనన్న కాలనీలలో 1936 ఇళ్లకు గానూ, కేవలం134 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. టిడ్కో గృహాలు పూర్తయి మూడు సంవత్సర కాలం గడిచినప్పటికీ నేటి వరకు పూర్తిగా గృహాలను లబ్ధిదారులకు కేటాయించలేదని విమర్శించారు. మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని, తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు వంటి కనీస వసతులను కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వంశీ, చంద్ర, నాగరాజు, తిరుమల, భాను, పవన్,అనిల్, మదన్, హజరత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీత శేషాద్రి యాదవ్

సేవారత్న అవార్డు హర్షణీయం

ప్రజాశక్తి-బిట్రగుంట

బ్రైట్ మేనేజ్మెంట్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, జెవిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మద్దిబోయిన శేషాద్రి యాదవ్ చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఢిల్లీలో సేవా అవార్డు అందుకోవడం హర్షణీయమని జైభీమ్ వ్యవస్థాపకుడు బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయంలో బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్, జెవిఎస్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడని, ఆయన చేసిన సేవను గుర్తించి సేవారత్న అవార్డును అందించారని తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని అవార్డులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. బ్రైట్ మేనేజ్‌మెంట్ గ్రూప్ డైరెక్టర్ మద్దిబోయిన శేషాద్రి యాదవ్ మాట్లాడుతూ అవార్డును అందించి మరెన్నో సేవా కార్యక్రమాలు బాధ్యతలను పెంచారని, బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్, జెవిఎస్ ట్రస్ట్‌ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు.

బిసిలకు అన్యాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రిజర్వేషన్ల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో బిసిలకు అన్యాయం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన ఎకనామికల్ వీకర్ సెక్షన్స్‌కి 10 శాతం రిజర్వేషన్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడాన్ని సోమవారం ఆయన ఖండించారు.

డి.ఆర్. ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కావలి

విశ్వోదయ వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఆశయాలను ఎప్పటిలాగే కొనసాగించాలని పౌరహక్కుల సంఘ నేత హరగోపాల్, సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆకాంక్షించారు. విశ్వోదయ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నవవికాస్‌లో డి.ఆర్. సేవాసమితి ఆధ్వర్యంలో వృద్ధులకు నెలవారీ ఫల సరుకుల పంపిణీలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. డి.ఆర్.కు నివాళు లర్పించారు. అనంతరం హరగోపాల్ మాట్లాడుతూ డి.ఆర్.తో తనకు అనుబంధం మరువలేనిదని అలాంటి మానవతావాది ఇలాంటి రోజులలో అరుదుగా ఉంటారన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడంలో వారి తనయుడు వినయ్‌కుమార్ రెడ్డి చేస్తున్న కృషి అనిర్వచనీయమని కొనియాడారు. విశ్వోదయతో అనుబంధం పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డుల కంటే గొప్పదన్నారు. విశ్వోదయతో తనకు ఉన్న అనుబంధం మరువలేనిదని సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి పేర్కొన్నారు. రామ్ సెంటర్ చైర్మన్ మనోహర్ రెడ్డి, కార్యదర్శి తాతిరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మి దంపతుల నేతృత్వంలో సేవా సమితి ఆధ్వర్యంలో దాదాపు 70మంది వృద్ధులకు సుమారు రూ.60 వేల విలువైన నెలవారీ బియ్యం, నెలసరి నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు జె.కృష్ణ ప్రసాద్, రామకృష్ణ, అమరావతి, సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి, తదితరులు ప్రసంగించారు.



నెలవారీ సరుకులు అందజేస్తున్న హరగోపాల్



గిరిజన కాలనీలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని వుడ్‌హౌస్‌పేట, తూర్పు గోగులపల్లి, చంద్రశేఖరపురం గిరిజన కాలనీలలో సోమవారం డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఆర్ఐ.సుధీర్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గిరిజన నివాసాల వద్ద ఉన్న ఆయా సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. అలాగే చంద్రశేఖరపురం వద్ద పైడేరు వాగు కట్టను సందర్శించి గిరిజనులతో మాట్లాడామని వివరించారు.

పలుచోట్ల నెహ్రూ జయంతి వేడుకలు



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉదయగిరి : నెహ్రూ జయంతి బాలల దినోత్సవ సందర్భంగా అనాథ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి సోమవారం ప్లేట్లు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి ప్రధాని చాచాజీ నెహ్రూ అని ఆయన దేశ ప్రజల కోసం తన ఆస్తులను ఉచితంగా అందజేసిన మహానీయుడని, ఆయన కుమార్తె ఇందిరాగాంధీ అనేక గొప్ప కార్యక్రమాలు చేసి ఉక్కు మనిషిగా నిలిచారని తెలిపారు. అనంతరం బాలలే దేశ భవిష్యత్తు అని నమ్మిన ప్రభుత్వం మనదని వైసిపి ప్రచార కార్యదర్శి శాంతి కుమారి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, నాయకులు వీరారెడ్డి, కృష్ణారెడ్డి, జబ్బార్, పెంచలయ్య సుందరబాబు, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు అంతర్జాతీయ బాలల వారోత్సవాలు సందర్భంగా సోమవారం కావలిలోని ఆర్.డి.ఒ. కార్యాలయంలో ఆర్.డి.ఒ. శీనానాయక్, ప్రో-చైల్డ్ గ్రూప్ అండ్ ఎన్.డి.సి.ఆర్.ఎఫ్ సంయుక్తంగా ముద్రించిన సమానత్వం-సమ్మిళితం బాలలందరికీ అందిద్దాం.. అనే వాల్‌పోస్టర్‌ను పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ. శీనా నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి దేశ ప్రధానిగా చేసిన జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్14వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ బాలల దినోత్సవం వరకు బాలల వారోత్సవాలుగా జరుపుకొంటామన్నారు. నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని తెలిపారు. నెహ్రూ జయంతి నుండి వారం రోజులపాటు బాలల వారోత్సవాలుగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పిల్లలందరూ పనులకు వెళ్లకుండా బడులకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాధవ రెడ్డి, ఎ.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, సి.ఎ.సి.ఎల్. నెల్లూరు జిల్లా కన్వీనర్ మొహమ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్. ఖాదర్ బీ, హ్యాపీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఘనిబాషా, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోమిశెట్టి బ్రహ్మయ్య, జాగో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జమీర్, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి పాల్గొన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.డి.ఒ, తదితరులు

'శ్రీనివాస'లో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నేటి బాలలు రేపటి జాతి రత్నాలని శ్రీనివాస స్కూల్ కరెస్పాండెంట్ సురేష్‌బాబు తెలిపారు. సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చాచా నెహ్రూ జీవిత విశేషాలను, నెహ్రూ వేషధారణతో వివరించారు. నెహ్రూ చేసిన స్వాతంత్ర్య పోరాటం గురించి హెచ్ఎం షరీఫ్ విద్యార్థులకు వివరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో పిల్లలు ప్రదర్శన చేశారు. పాఠశాల ఆటల పోటీలు వ్యాసరచన చిత్రలేఖనం మొదలకు పోటీలు నిర్వహించి పిల్లలు ఎంతోఉత్సాహంగా పాల్గొన్నారు.





ప్రజాశక్తి-ఉదయగిరి : తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి నాడు బాలల దినోత్సవాన్ని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమవారం స్థానిక ఎంఇఒ కార్యాలయం సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలు పాఠశాలల్లో నెహ్రూ జయంతి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వింజమూరు : పట్టణంలోని డాక్టర్ మాసిలమని హాస్పిటల్‌లో నవంబర్ 14న చిల్డ్రన్స్ డేను పురస్కరించుకొని సుమారు 250 మంది చిన్నపిల్లలకు ఉచితంగా మందులు చాక్లెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు, పంచిపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాసిలామణి మాట్లాడుతూ చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డేను జరుపుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను చక్కగా చదివించుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి పౌరులని గుర్తించిన మహనీయుడు జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. ఆయనకు పిల్లలంటే అమితమైన ప్రేమని, దేశానికి దిశ దశ నిర్దేశించేది బాలలేనని, ధనిక, పేద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని నెహ్రూ ఆకాంక్షించే వారని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నవభారత నిర్మాతగా నెహ్రూ వేసిన పునాదులు ప్రపంచంలో గొప్ప దేశంగా భారత్ ఎదగడా నికి కారణమయ్యారని తెలిపారు. అనంతరం బాలికలకు వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రమాదకరంగా మారి ఉన్న బండగానిపల్లి ఘాట్ రోడ్డు మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రయాణం ప్రాణాంతకారంగా మారిందని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆగి ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి కొండ కింద గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. చినుకు పడితే ప్రమాదకంగా మారుతున్న ఈ ఈ మార్గం దుస్థితి మార్చాలని ఏళ్ల తరబడి ప్రజలు కోరుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చూడాలన్నారు.



IN THE COURT OF THE MACT CUM X ADDL, CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.NO 3096 OF 2017

Between:
M.Vijaya & Others ....Petitioners
AND
Guravaiah Manneli & Others ....Respondents

To,
1.Thatamestty Ramesh S/o T. Subbarmaiah, Aged: Major, Occ: Lorry Owner, R/o. 1-1-2-7/2, West Street, Old Venkatagiri Road, Naidupet, Nellore (Dist)-AP-524126. .... R2

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to 24-11-2022 for your appearance, you are required to appear before Hon' ble Court at 10: 30 am on the above date either in person or through and advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//
C. SATHISH KUMAR REDDY
ADVOCATE
Plot No : 36/1#3-125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39